మహిళలు నిర్భయంగా ముందుకెళ్లాలి : ఎస్పీ

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 5 : మహిళలు ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా ముందుకొచ్చి పోలీసులను సంప్రదించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు ఆగస్టులో షీటీం బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కేసుల వివరాలను ప్రకటన ద్వారా గురువారం వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మహిళలను వేదిస్తున్న పోకిరీలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజానికి సహకరించాలి

మాట్లాడుతున్న సీఐ మొగిలి

ముస్తాబాద్, సెప్టెంబర్ 5 : డ్రగ్స్, గంజాయి రహిత సమాజానికి ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించిన రోజే ప్రభుత్వ లక్ష్యం సంపూర్ణమవుతుందని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి పేర్కొన్నారు. మండలంలోని పోతుగల్‌లో గురువారం రాత్రి ముస్తాబాద్ ఎస్ఐ గణేశ్ నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా చేయాలనే సంకల్పంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేస్తున్న ప్రత్యేక కృషికి పోలీసులతోపాటు ప్రజలందరూ సహకరించాలని కోరారు. యువ శక్తి దే శానికి ఎంతో బలమని ఆలాంటి యువత మాదకద్రవ్యలకు దూరంగా ఉండాలనే ప్రధా న సంకల్పంతో మీకోసం కార్యక్రమంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వినాయక మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఎస్ఐ గణేశ్ మండప నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా: నా యొక్క క్లయింట్స్ అయిన i) పీచర లక్ష్మి భర్త: వేణుగోపాల్ రావు, వయస్సు: 73, నివాసం: 12-5-276, గణేష్ నగర్, సిద్దిపేట పట్టణం మరియు జిల్లా, ii) దొంతినేని విజయ భర్త: నరసింగా రావు, వయస్సు: 70, వృత్తి: గృహిణి, నివాసం: ప్లాట్ నం. 302, అమన్ తేజ ప్రైడ్ అపార్ట్మెంట్, కంతన్ పార్క్ లేన్, ప్రెసిడెన్సీ ఎన్ క్లేవ్, ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్-500010, iii) వెన్నమనేని దేవకీ భర్త: రాజేశ్వర్ రావు, వయస్సు: 64, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నం.115, వివేకానంద నగర్, కూకట్ పల్లి, హైదరాబాద్-500072. అనే నేను i) మట్టపల్లి జానాబాయి, భర్త: రామచందర్ రావు, వయస్సు: 75, వృత్తి: గృహిణి, నివాసం: 4-94, పోత్గల్ గ్రామం, ముస్తాబాద్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, ii) జనగామ అండాలు, భర్త: జగదీశ్వర్ రావు, వయస్సు: 56, వృత్తి: గృహిణి, నివాసం: ప్లాట్ 404, D-బ్లాక్, హై విజన్ రెసిడెన్సీ, సిద్ధార్థ కన్వెన్షన్ ఎదురుగా, సత్యం ఎన్‌క్లేవ్, కొంపల్లి, హైదరాబాద్, iii) పొనుగోటి జ్యోతి, భర్త: రామ రావు, వయస్సు: 46, వృత్తి: గృహిణి, నివాసం: ప్లాట్ 404, D-బ్లాక్, హై విజన్ రెసిడెన్సీ, సిద్ధార్థ కన్వెన్షన్ ఎదురుగా, సత్యం ఎన్‌క్లేవ్, కొంపల్లి, హైదరాబాద్, iv) మట్టపల్లి రామ్ కిషన్ రావు, తండ్రి: వెంకట రావు, వయసు: 68, వృత్తి: వ్యవసాయం, నివాసం: 4-64, పోత్గల్ గ్రామం, ముస్తాబాద్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, v) మట్టపల్లి రామ్ గోపాల్ రావు, తండ్రి: వెంకట రావు, వయసు: 66, వృత్తి: వ్యవసాయం, నివాసం: ప్లాట్ 57, రోడ్ నం. 3, ఫ్లస్ వన్, మంగాపురం కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్-500010, నివాసులపై నా క్లయింట్స్‌కు అనువంశికం ద్వారా సంక్రమించిన పోత్గల్ గ్రామం, ముస్తాబాద్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల ఆస్తులు,

1) వ్యవసాయ భూమి సర్వే నం. 354/a లో ఎ. 5-12 గుంటలు, 354/b లో ఎ. 5-11 గుంటలు, 354/c లో ఎ. 5-11 గుంటలు, 356/b లో ఎ. 1-12 గుంటలు, 356/c లో ఎ. 1-12 గుంటలు, 356/d లో ఎ. 1-12 గుంటలు, వీటికి ఉమ్మడి హద్దులు తూర్పు: కాలువ, వెన్నమనేని హనుమంతరావ్, వెన్నమనేని సుమతి గార్ల వ్యవసాయ భూమి మరియు వొర్రె, పడమర: మద్ది శ్రీధర్ రెడ్డి మరియు నిమ్మల ఎల్లయ్య గార్ల వ్యవసాయ భూమి, ఉత్తరం: కొండటి రాజనర్సయ్య మరియు ఇతరుల వ్యవసాయ భూమి దక్షిణం: వెన్నమనేని భారతి మరియు ఇతరుల వ్యవసాయ భూమి, హద్దులు కలవు,

2) వ్యవసాయ భూమి సర్వే నం. 652A/A లో ఎ. 4-22 గుంటలు, 652A/B లో ఎ. 4-21 గుంటలు, 652A/C లో ఎ. 4-21 గుంటలు, 652B/1 లో ఎ. 0-20 గుంటలు, 652B/2 లో ఎ. 0-20 గుంటలు, 652B/3 లో ఎ. 0-20 గుంటలు, వీటికి ఉమ్మడి హద్దులు తూర్పు: గన్నవారి గుట్ట, పడమర: వొర్రె, ఉత్తరం: గన్న వారి గుట్ట మరియు మామిండ్ల లక్ష్మీనారాయణ మరియు ఇతరుల భూమి, దక్షిణం: గన్నే లక్ష్మి మరియు ఇతరుల భూములు ఉమ్మడి హద్దులుగా కలవు, పై సర్వే నెంబర్ లలో గల భూములపై నా క్లయింట్స్ గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్, సిరిసిల్ల గారి న్యాయస్థానంలో దావా O.S.No. 1/2023 వేసినారు. పైన తెలిపిన ఆస్తిపై గౌరవ సీనియర్ సివిల్ జడ్జి సిరిసిల్ల గారి న్యాయస్థానంలో దావా వివాదంలో వున్నది. ఇట్టి దావా నడుస్తున్న విషయాన్ని పై వ్యక్తులు మోసపూరితంగా దాచి, అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నం చేయుచున్నారు, ఎవ్వరైన ఇట్టి పైన తెలిపిన భూములకు సంబంధించిన క్రయ,విక్రయాలు చేసినచో వారికి ఏ విధమైన హక్కులు సంక్రమించవు అని, అది ఇట్టి దావా యొక్క తుది తీర్పుకు లోబడి ఉంటుందని సమస్త ప్రజలకు తెలియజేయుచున్నాను.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ఎల్లారెడ్డిపేటలో వైద్య శిబిరం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇంటింటా తిరుగుతూ జ్వర బాధితులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్లు వైద్యాధికారి స్రవంతి తెలిపారు.

యునాని ఆధ్వర్యంలో..

గంభీరావుపేట, సెప్టెంబర్ 5: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం యునాని ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు పరీక్షలు చేసి, మందులు అందజేశారు. మెడికల్ అధికారి తిరుపతి, తదితరులు ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 5: పేకాట ఆడుతున్న ఐదుగురిని బుధవారం పట్టుకొని గురువారం తహసీల్దారు రాంచందర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. తిమ్మాపూర్‌కు చెందిన ఉసికె శ్రీనివాస్, జంగాపురం పర్శయ్య, నర్సింలు, ప్రదీప్, ఏ రమేశ్ గ్రామశివారులోని మైశమ్మ చెరువు వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ. 14970 స్వాధీనం చేసుకున్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- విద్యాసంస్థల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులకు అధికారుల సన్మానం

కలెక్టరేట్: ఉత్తమ ఉపాధ్యాయులతో ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 5 : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఖాళీల భర్తీకి ఇటీవల దాదాపు 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి, పరీక్ష నిర్వహించిందని గుర్తుజేశారు. పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుందని గుర్తుజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్స్ స్వీకరించిన వారికి అభినందనలు తెలిపారు. జిల్లా నుంచి జాతీయ స్థాయికి తాడురి సంపత్ కుమార్, రాష్ట్ర స్థాయికి పాకాల శంకర్ ఎంపిక కాగా, వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసి వారు ఎంచుకున్న రంగంలో రాణించేలా టీచర్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కల, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా విద్యాధికారి రమేశ్, జీసీడీవో పద్మజ ఎంఈవోలు పాల్గొన్నారు.

వీర్నపల్లి: విద్యార్థులతో మాట్లాడుతున్న రాంరెడ్డి

ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనికర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు ఆయా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు, ప్రధానోపాధ్యాయులు ప్రేమలత, శ్రీనిధి పాల్గొన్నారు.

ముస్తాబాద్ : భారత రత్న సర్వేపల్లి రాధాకిషన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విశ్రాంత ఉపాధ్యాయుల సంఘంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగులు రామచంద్రారెడ్డి, బాలయ్య, మధుసూదన్ రెడ్డి, రాములు, శరభయ్య, ఆశోక్ కుమార్‌ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి సన్మాంచారు.మండల విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు రాంచంద్రం, సత్యప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పిట్ల రామ్‌గోపాల్, వీ చంద్రం, లింగారెడ్డి, భీంరెడ్డి, శంకర్, విశ్వనాథం, గోవర్ధన్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

చందుర్తి : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యాధికారి శ్రీనివాస్

రుద్రంగి : మండలకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల్లో ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, కరస్పాండెంట్ నరేశ్, పాఠశాల డైరెక్టర్లు గంగనర్సయ్య, సురేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేములవాడ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య, వస్తున్న ఫలితాలు సంతృప్తినిచ్చాయన్నారు. ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, అధ్యాపకులు శేఖర్, మహేందర్,అంజయ్య ఉన్నారు.

వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని హంసిని డిజీ స్కూల్, ఉజ్వల స్కూల్, కృష్ణవేణి టాలెంట్, వివేకానంద స్కూల్, కేరళ మాడల్ స్కూల్‌ల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే పట్టణంలోని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కరస్పాండెంట్ సంతోష్, అరుణాద్రి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, వెంకటకృష్ణ, మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోనరావుపేట : మండలంలోని సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవికి ఉపాధ్యాయులు శాలువతో సన్మానించారు. ఇక్కడ స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: మండలంలోని రుద్రవరం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో, భవిత కేంద్రంలో ఐఈఆర్‌టీ జయలక్ష్మి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబంరాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస రామలింగేశ్వరశర్మ, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు లావణ్య, మాధవి, సుధాకర్, సౌమ్య, ఝాన్సిరాణి, అరుణ, తిరుపతి, శ్రీనివాస్, శశిలక్ష్మీ, లక్ష్మీనారయణ, రజని, పద్మ పాల్గొన్నారు.

రుద్రంగి: ప్రభుత్వ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలంలోని శ్రీ సరస్వతీ శుభోదయ పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవిలతారెడ్డి, పద్మశ్రీ, వాణి సరిత, కీర్తన, సందీప్, విజయ్‌కుమార్, గిరిజ స్వరూప, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

గంభీరావుపేట : మండలంలోని గోరంటాల మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

చందుర్తి : చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల తోపాటు వివిధ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆకస్మిక తనిఖీలో భాగంగా సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం సభ్యుడు శ్రీనివాస్‌ను సన్మానించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం కృష్ణకర్, ప్రధానోపాధ్యాయురాలు రజిత, ప్రధానోపాధ్యాయుడు జితేందర్, అధ్యాపక బృందం సభ్యులు ఉన్నారు.

రుద్రంగి: రుద్రంగి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రుద్రంగి లయన్స్ క్లబ్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అంతయ్య, రఘుపతిరావు, శంకర్, నరేశ్, యాదగిరి, సంజీవ్, కర్ణాకర్, శ్రీనివాస్‌ను గురువారం లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ సభ్యులు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, సెక్రటరీ యాదగిరి, కోశాధికారి శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు రమేశ్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

వీర్నపల్లి: విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఐపీఎస్ అధికారి రాంరెడ్డి సూచించారు. మండలంలోని గర్జనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా, రాంరెడ్డి విద్యార్థులతో వీడియో కాల్‌లో మాట్లాడారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్ఎం శ్రీనివాస్, ఎస్‌డీసీ చైర్మన్ రాకేశ్‌గౌడ్, నేతలు రాకేశ్, రణధీర్ ఉన్నారు.

వేములవాడ రూరల్: కేక్‌కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు

వేములవాడ టౌన్‌లో.. విశ్రాంత ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

వర్గీకరణ రాజ్యాంగబద్ధం కాదు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 5 : ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధం కాదని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ సంఘం నాయకుడు రామచంద్రం అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో వర్గీకరణ వ్యతిరేక నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవాలనే అంశం రాజ్యాంగం పరిధిలో లేని అంశమని వారన్నారు. ఇక్కడ కమిటీ నాయకులు రాజ్ కుమార్, సందీప్, రవి, అనిల్ ఉన్నారు.

రెవెన్యూ అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చందుర్తి, సెప్టెంబర్ 5: చందుర్తి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యా దు చేసినట్లు బండపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు రణధీర్ రెడ్డి గురువారం తెలిపారు. బండపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 591లో కిష్టంపేటకు చెందిన ఇద్దరు అన్నదమ్ములకు 5 ఎకరాల 11 గుంటల భూమి ఉండగా, పహానిలో ఓ మహిళ పేరు ఎక్కించి అదే సర్వే నంబర్‌లో అదనంగా 2 ఎకరాల 37 గుంటల భూమిని మరో వ్యక్తికి విక్రయించి నట్లు తెలిపాడు. సర్వే నంబర్ 592లో 2 ఎకరాల పంచాయతీ చెం దిన భూమిలో మహిళ పేరుమీద చే శారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలనిఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రజాప్రతినిధులతో సమావేశమైన ఆర్డీవో రాజేశ్వర్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 5: వేములవాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వేములవాడ నియోజకవర్గ రాజకీయ పార్టీల నాయకులతో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం 2025లో భాగంగా భూత్‌స్థాయి అధికారులతో ఇంటింటా సర్వే ప్రారంభమైందని, దీనిలో భాగంగా 48 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. అదేవిధంగా సర్వేలో వచ్చిన ఫామ్ 6,7, 8ల వివరాలపై చర్చించారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పిడి, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చిం చారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు పోలాస నరేందర్, నిత్యానందరావు, హన్మాం డ్లు, రామస్వామి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 5: మండలంలోని మారుపాక నందికమాన్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని శాలరామన్నపల్లెకు చెందిన కదురు నరేశ్, తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై నందికమాన్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్‌కు వెళ్తుండగా కారు ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నేతకు గాయాలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలోని కరీంనగర్ డైరీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా నేతకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపల్లికి చెందిన మారెల్లి నాగరాజు కరీంనగర్-కామారెడ్డి ప్రధాన రహదారి పక్క నుంచి తమ గేదెను తీసుకెళ్తుండగా, గొల్లపల్లి నుంచి సిరిసిల్ల వైపు వస్తున్న ఆటో ఢీకొటింది. దీంతో ఆయనకు గాయాలయ్యాయి. బాధితుడి చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు.

కిరాణా దుకాణాల్లో అధికారుల తనిఖీలు

కోరుట్ల, సెప్టెంబర్ 5: పట్టణంలోని పలు కిరాణా దుకాణాల్లో గురువారం మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్‌లను స్వాధీనం చేసుకున్నారు. 75 మైక్రాన్‌ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులకు రూ. 5500 చొప్పున జరిమానా విధించారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలె అశోక్, అసిస్టెంట్ ఆకు అంజయ్య, వార్డు ఆఫీసర్ ప్రసాద్, రమేశ్, రాజు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 5 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్, శ్రీనగర్‌కాలనీలో ఖాళీ స్థలాల్లో మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

డ్రోన్ స్ప్రే పనితీరును పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్

రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేయాలి

బీఆర్ఎస్ నేతల డిమాండ్

మాట్లాడుతున్నసురేందర్‌రావు

ముస్తాబాద్, సెప్టెంబర్ 5 : రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్ రావు డిమాండ్ చేశారు. మం డలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డితో కలిసి ఆయన మా ట్లాడారు. రైతుల రుణమాఫీ చేయడానికి వివిధ కారణాలతో రైతులను ఆగం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

గోపాలరావుపల్లెలో సీనియర్ సిటీజన్ ఫోరం ఏర్పాటు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 5: తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లెలో గురువారం వృద్ధుల సంఘం (సీనియర్ సిటిజన్ ఫోరం)ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం రిజిస్ట్రేషన్ పత్రాలను వృద్ధుల సంఘ అధ్యక్షుడు సత్తు తిరుపతిరెడ్డి, కార్యవర్గం, సభ్యుల సమక్షంలో బీఆర్ఎస్ నేత మీరాల భాస్కర్ యాదవ్ అందజేశారు. శ్రీ అంజనేయ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ పేరిట రిజిస్ట్రేషన్‌ను మీరాల భాస్కర్ యాదవ్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌యాదవ్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో కల్లెపల్లి కర్ణకార్‌రెడ్డి, మల్లారెడ్డి, మీరాల రాజయ్యయాదవ్, కూతురి నర్సింహారెడ్డి ఉన్నారు.

ఫేక్ మెసేజ్‌లు పోస్టులు చేయొద్దు

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 5 : సా మాజిక మాధ్యమాల్లో ఫేక్ మెసేజ్‌లు పోస్టు చేయొద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతలకు విఘా తం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

విద్యార్థులకు అభినందనలు

చందుర్తి, సెప్టెంబర్ 5 : పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం ఎంకేవై జిల్లా అధ్యక్షుడు గంగరాజు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ఆధ్వర్యంలో 2023-24లో పదిలో 80 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఎం సాత్విక, చింతపంటి మనస్విని, వైష్ణవి తల్లిదండ్రులకు మెడల్స్, ప్రశాంస ప్రత్రాలు, చెక్కులను అందజేశారు.

ఆర్థికాభివృద్ధి కోసమే మహిళా శక్తి యూనిట్లు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 5: మహిళా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధి కోసం మహిళా శక్తి యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఐకేపీ ఏపీడీ చరణ్‌దాస్ తెలిపారు. జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు జగిత్యాలలో ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి యూనిట్లను గురువారం ఆయన పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, గ్రామంలో ఏర్పాటు చేసిన నాటుకోళ్ల పెంపకం, మదర్ యూనిట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఎంలు విజయలక్ష్మి, మల్లేశ్, వెంకటేశ్, వనజ, ఏపీఎం గంగాధర్, సీసీలు విద్యాసాగర్, గంగారం, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సాహిత్య, సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 5 : నారాయణపూర్ శివారులోని సీతారామస్వామి కమాన్ వద్ద బుధవారం పోలీసులు పెట్రోలింగ్ చేయగా, గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అ రెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వారి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసు కున్నారు. సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

మోడల్ స్కూల్‌లో నశ ముక్త్ భారత్ అభియాన్

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 5 : తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని మోడల్ స్కూల్‌లో గురువారం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నశ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల ఉపయోగంతో వచ్చే అనర్థాలు, శరీరంపై చూపించే ప్రభావాన్ని వివరించారు. అనంతరం మత్తు పదార్థాలు వాడకుండా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్, బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రతినిదులు, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభించాలి

గంభీరావుపేట, సెప్టెంబర్ 5 : మండలంలోని కొత్తపల్లిలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గణేశ్ వినతిపత్రం అందజేశారు. గ్రామ శివారు నుంచి 3 కిమీ మేర డబుల్ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం రూ. 5 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభం కాకపోవడంతో సింగిల్ రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారన్నారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

వేములవాడ, సెప్టెంబర్ 5: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో సౌందర్య సూచించారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని పలు నివాసాల్లో ఆమె పరిశీలించారు. సూపర్‌వైజర్ అంజమ్మ, రాజ్ కుమార్ ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్

చందుర్తి కళాశాల తనిఖీ

చందుర్తి, సెప్టెంబర్ 5 : చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి వై శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు సహ పాఠ్యాంశాలను బోధించాలని లెక్చరర్లకు సూచించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కృష్ణకర్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 5: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కౌన్సిలర్ సత్యనారాయణ గురువారం అందజేశారు. బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు షేక్ అలీ, ఆదిపెల్లి దేవాగౌడ్, ఆదిపెల్లి నారాయణగౌడ్, బాలరాజుగౌడ్, జీవన్, నర్సయ్య, బాలయ్య, ప్రశాంత్, సురేశ్ ఉన్నారు.

సీసీ కెమెరాల ప్రారంభం


కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ

కోనరావుపేట, సెప్టెంబర్ 5 : మండలంలోని కొలనూర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీస్ అధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఎస్ఐ శేఖర్‌రెడ్డి, గ్రామస్తులు సతీశ్‌రెడ్డి, నిరంజన్‌రావు పాల్గొన్నారు.

సిమ్ కార్డు తీసుకుని మోసం

బోయినపల్లి, ఆగస్టు 5 : మండలం నీలోజిపల్లికి చెందిన కిషన్ నుంచి గుర్తు తెలియని వ్యక్తి సిమ్ కార్డు తీసుకొని సైబర్ నేరానికి పాల్పడగా, బాధితుడి ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి నీ ఫోన్ నుంచి సిమ్ కార్డు తీసి ఇవ్వాలని కోరగా, తీసి ఇచ్చాడు. దీంతో ఆయన తన ఖాతా నుంచి డబ్బులు డ్రా చేసినట్లు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 5 : బండలింగంపల్లికి చెందిన చొప్పదండి శారదకు చెందిన ఇల్లు కురుస్తున్న వర్షాలకు బుధవారం రాత్రి కూలిపోయింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.